17-12-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఇక్కడా అక్కడా కూర్చొని పనికిరాని విషయాలలో మీ సమయమును వృథా చేసుకోకండి, తండ్రి స్మృతిలో ఉన్నట్లయితే మీ సమయం సఫలమవుతుంది"

ప్రశ్న:- ఏ పిల్లలు తండ్రి యొక్క ప్రత్యక్షతను చేయగలుగుతారు?

జవాబు:- ఎవరైతే తండ్రి సమానంగా సేవ చేస్తారో వారు. ప్రతి కర్మ తండ్రి సమానంగా ఉన్నట్లయితే చాలా గొప్ప ఫలము లభిస్తుంది. తండ్రి పిల్లలైన మనల్ని తమ సమానంగా తయారుచేయడానికి పురుషార్థం చేయిస్తారు.

ప్రశ్న:- అంతర్ముఖత అని దేనిని అంటారు? మీ అంతర్ముఖత అతీతమైనది, అది ఎలా?

జవాబు:- ఆత్మాభిమానులుగా ఉండడమే అంతర్ముఖులుగా అవ్వడము. లోపల ఏదైతే ఆత్మ ఉందో, అది అంతా తండ్రి నుండే వినాలి, ఒక్క తండ్రితోనే బుద్ధియోగాన్ని పెట్టుకుని గుణవంతులుగా అవ్వాలి, ఇదే అతీతమైన అంతర్ముఖత.

గీతము:- ఓం నమఃశివాయ...

ఓంశాంతి. మధురాతి మధురమైన సికీలధే పిల్లలు ఈ పాటను విన్నారు. తండ్రి మహిమను విన్నారు మరియు తండ్రి మహిమ యొక్క ఫలము తిరిగి పిల్లలకు లభిస్తుంది. పిల్లలు తిరిగి తండ్రి యొక్క ప్రత్యక్షతను చేస్తారు. కానీ ఎప్పుడైతే వారి వలె సేవ చేస్తారో, అప్పుడు వారి ప్రత్యక్షతను చేస్తారు. వారు ఫలమును కూడా భారీగా పొందుతారు. ఇప్పుడు పిల్లలైన మీరు ప్రత్యక్షంగా ఉన్నారు. భక్తులు కేవలం గానం చేస్తూ ఉంటారు. తండ్రి సంగమయుగంలో మన సమ్ముఖంలో కూర్చున్నారని మీకు తెలుసు. తండ్రి తప్పకుండా దాదా తనువు ద్వారానే చెప్తారు. తాము పురుషార్థం చేసి తప్పకుండా తండ్రి సమానంగా అవుతామని పిల్లలకు పక్కా నిశ్చయముంది. తండ్రి పతితపావనుడు, జ్ఞానసాగరుడు. వారి ద్వారా పతిత పావని జ్ఞాన గంగలైన మీరు వెలువడ్డారు. గంగలు అని ఎందుకు అంటారు? ఎందుకంటే మీరందరూ ప్రేయసులు. అందరినీ మనము జ్ఞాన గంగలు అనే అంటాము. మనం శ్రీమతంపై మొత్తం విశ్వంలోని మనుష్యమాత్రులందరికీ సుఖమును ఇవ్వగలము, ఈ సుఖమును ఇంకెవ్వరూ ఇవ్వలేరు అని పిల్లలకు నషా ఎక్కుతుంది. అందరికీ సద్గతిని ఇచ్చేందుకు ఇప్పుడు తండ్రి వచ్చారు, దానిని తండ్రి పిల్లల ద్వారా ఇప్పిస్తారు. ఎందుకంటే వారు చేసేవారు మరియు చేయించేవారు కదా. కావున ఇటువంటి తండ్రి శ్రీమతంపై తప్పకుండా నడవవలసి ఉంటుంది. ఎవరు సేవ చేస్తారో మరియు ఎంతగా చేస్తారో అంతగా వారే 21 జన్మల కొరకు ఉన్నతమైన ప్రారబ్ధాన్ని పొందుతారు అని తండ్రి అంటారు. కానీ భాగ్యములో లేకపోతే ఏమీ చేయరు. వాస్తవానికి ఇది చాలా సహజము. దినప్రతిదినము తండ్రి చాలా మంచి-మంచి పాయింట్లను ఇస్తూ ఉంటారు. ఎంతగా జోలెను నింపుకోవాలనుకుంటే అంతగా నింపుకోండి అని తండ్రి అంటారు. మేము మా జోలెను బాగా నింపుకుంటున్నామా లేక ఎక్కడైనా సమయాన్ని వృథా చేస్తున్నామా అని కూడా స్వయానికి తెలియగలదు. భక్తిలో ఎంతో సమయాన్ని వృథా చేసారు. శక్తిని వృథా చేసారు, ధనమును కూడా నష్టపరిచారు, అలాగే ఎంతో శ్రమను కూడా వృథా చేసారు. చూడండి ఎంతగా శ్రమిస్తారో. జప, తప, దాన, తీర్థ యాత్రలు ఎన్నో చేస్తూ ఉంటారు. ఇప్పుడు ఇవన్నీ ఏవైతే జరిగాయో అవన్నీ డ్రామానుసారంగా జరిగాయి. ఇప్పుడైతే పురుషార్థం యొక్క విషయము. ఏది గతించిపోయిందో దానిదైతే ఇక ఏమీ జరగదు మళ్ళీ తన సమయానుసారంగా తిరిగి పునరావృతమవుతుంది. ఇప్పుడు తండ్రి అంటారు - శ్రీమతంపై నడవండి. తమ సమయాన్ని ఇక్కడా, అక్కడా వృథా చేసుకోకండి. తండ్రి స్మృతిలో సమయాన్ని సఫలం చేసుకోండి. తండ్రి చెప్పే విషయాలను ఒక చెవితో విని ఇంకొక చెవితో వదిలేసే పిల్లలు ఎందరో ఉన్నారు. ఎవరైతే మంచి రీతిలో ధారణ చేస్తారో వారు మళ్ళీ తప్పకుండా ఇతరుల సేవను కూడా చేస్తారు, తమ సమయమును ఎక్కడా వృథా చేసుకోరు. రోజంతా బాహ్యముఖులుగా ఉండే పిల్లలు ఎందరో ఉన్నారు. పిల్లలు పురుషార్థం చేసి అంతర్ముఖులుగా అవ్వాలి. లోపల ఆత్మ ఉంది కదా. ఈ నిశ్చయముండాలి - ఆత్మలైన మనకు తండ్రి అర్థం చేయిస్తున్నారు - పిల్లలూ, మీరు ఆత్మాభిమానులుగా అయి ఉండాలి, సత్యమైన అంతర్ముఖత అని దీనినే అంటారు. మనం అంతర్ముఖులుగా అయ్యే విషయమే అతీతమైనది. లోపల ఏదైతే ఆత్మ ఉందో, అది అంతా తండ్రి నుండే వినాలి. తండ్రి ప్రేమగా పిల్లలకు పదే పదే అర్థం చేయిస్తారు. మాతా-పితల నుండి మరియు అనన్యులైన సోదరీ సోదరులెవరైతే బాగా సేవ చేస్తూ ఉంటారో వారి నుండి మీరు నేర్చుకోవాలి. ఎన్నో కొన్ని అవగుణాలైతే అందరిలోనూ ఉంటాయి. నిర్గుణుడినైన నాలో ఏ గుణమూ

లేదు అని గానం చేస్తారు. ఇప్పుడు పిల్లలైన మీరు గుణవంతులుగా అవ్వాలి. ఎప్పుడైతే మీకు తండ్రితోపాటు బుద్ధియోగం ఉంటుందో అప్పుడే అలా అవ్వగలుగుతారు. మాయ ఎంతో భ్రమింపజేస్తుంది. పిల్లలు పడుతూ, లేస్తూ ఉంటారు. ఎవరైతే దేహాభిమానంలో ఉంటారో వారు పడిపోతూ ఉంటారు, ఎవరైతే ఆత్మాభిమానులుగా ఉంటారో వారు పడిపోరు. మేము ఈ పని తప్పకుండా చేసి చూపిస్తాము, పూర్తి పవిత్రంగా తయారయ్యే చూపిస్తాము అని వారు తండ్రితో ప్రతిజ్ఞ చేస్తారు. లోలోపల ఈ పక్కా నిశ్చయం ఏర్పరచుకోవాలి - మేము తండ్రి నుండి పూర్తి-పూర్తి వారసత్వాన్ని తీసుకుంటాము, ఎక్కడా కూడా సమయాన్ని వ్యర్థంగా పోగొట్టుకోము అని. పిల్లలు శరీర నిర్వహణ కూడా చేసుకోవాలి. ఇళ్ళు-వాకిళ్ళను వదిలేయడమైతే హఠయోగ సన్యాసుల పని. మీరైతే మీ రచనను కూడా పూర్తిగా సంభాళించుకోవాలి మరియు మనసులో నిశ్చయం ఏర్పరచుకోవాలి - ఈ కళ్ళతో మనం ఏదైతే చూస్తామో అది వినాశనమయ్యేదే ఉంది. దీనిపై మమకారమును పెట్టుకోవడం వలనే స్వయాన్ని నష్టపర్చుకుంటారు. మమకారమును ఒక్క తండ్రిపైనే ఉంచుకోవాలి. ముఖ్యమైన విషయము పవిత్రతయే. దీనిపై కూడా ఎన్నో గొడవలు జరుగుతాయి. క్రోధమును గూర్చి ఇన్ని గొడవలు జరగవు. తండ్రి అంటారు, ఈ కామ వికారము ఈ సమయంలో అందరిలోనూ ప్రవేశించింది, అందరూ వికారాలతో జన్మ తీసుకుంటారు. మేము భ్రష్టాచారులను శ్రేష్ఠాచారులుగా చేయడంలో సహాయం చేస్తున్నాము అని మీరు అర్థం చేయించవచ్చు.

ఇప్పుడు పిల్లలైన మీరు ఆత్మాభిమానులుగా అవ్వాలి, పతిత పావనుడైన తండ్రిని స్మృతి చేయాలి. ఓ పతితపావనా రండి అని కూడా పిలుస్తారు. మరి వారు వచ్చి ఏం చేస్తారు? తప్పకుండా పావనంగా తయారుచేస్తారు. ఇక్కడ స్నానము మొదలైనవాటి విషయమేదీ లేదు. తండ్రి అంటారు - నన్నొక్కరినే స్మృతి చేయండి, ఇంకే ఉపాయమూ లేదు, యోగాగ్ని ద్వారానే మీరు పతితుల నుండి పావనులుగా అవుతారు, ఐరన్ ఏజ్ నుండి మీరు గోల్డెన్ ఏజ్ లోకి వెళ్తారు. ఇదొక్కటే ఉపాయము, ఇంకే ఉపాయమూ లేదు. అన్ని రోగాలకు మందు ఒక్కటే, అది తండ్రి స్మృతి. దీని ద్వారానే అన్ని దుఃఖాలూ దూరమవుతాయి. తండ్రి స్మృతి ద్వారా వారసత్వం కూడా గుర్తుకొస్తుంది. తండ్రి అంటేనే వారసత్వము. లౌకిక తండ్రి ఎంత పేదవారైనా కానీ, సాధారణమైనవి, గిన్నెలు మొదలైనవి ఏదో ఒకటైతే వారసత్వంగా తప్పకుండా ఇస్తారు. కావున మీరు మొదట తండ్రిని ఆ తర్వాత వారసత్వమును స్మృతి చేయాలి. తండ్రి మన్మనాభవ మరియు మధ్యాజీభవ అని అంటారు. తండ్రి మీకు సర్వ వేద శాస్త్రాల సారాన్ని అర్థం చేయిస్తారు. ఇంకెవ్వరికీ ఈ సారము గురించి తెలియనే తెలియదు. పిల్లలూ, దేహాభిమానాన్ని వదిలివేయండి అని తండ్రి నేరుగా చెప్తారు. ఆత్మలైన మనతో తండ్రి మాట్లాడుతున్నారు అని మీరు అర్థం చేయించాలి. నిరాకారుడైన తండ్రి నిరాకారులైన పిల్లలతోనే చెప్తారు - ఆత్మలైన మీరు చెవుల ద్వారా వింటారు. మీరే అన్నీ చేస్తారు. ఎట్టి పరిస్థితిలోనూ పిల్లలు దేహాభిమానులుగా అవ్వకూడదు, స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయండి, సేవ కూడా చేయండి ఎందుకంటే దేహము ద్వారానే అన్ని పనులూ జరుగుతాయి. అవైతే చేయవలసిందే. కొందరు కొద్ది సమయం కొరకు స్పృహ కోల్పోతారు కూడా. కానీ అదేమీ జ్ఞానం యొక్క విషయము కాదు. ఇక్కడైతే తండ్రిని స్మృతి చేసే శ్రమను మాత్రమే చేయాలి. ఇందులోనే మాయ విఘ్నాలు చాలా కలుగుతాయి. మీకు తెలుసు - మనం తండ్రి ఒడిని తీసుకున్నాము కావున తండ్రిని తప్పకుండా స్మృతి చేయాల్సి ఉంటుంది. భోగ్ తయారుచేసేటప్పుడు కూడా శివబాబానే స్మృతి చేయాలి. ఇంతకుముందు భోగ్ తయారుచేసేటప్పుడు కృష్ణుడిని, రాముడిని, గురు నానక్ ను స్మృతి చేసేవారు, గురువాణిని చదివేవారు. స్మృతిలో తయారుచేసినప్పుడే అది శుద్ధమవుతుంది కదా. ఆ తర్వాత అది అభ్యాసమైపోతుంది. ఇక్కడ కూడా తండ్రిని స్మృతి చేసే అభ్యాసం ఏర్పడిపోవాలి. ఎంత వీలైతే అంత భోగ్ లేక భోజనము తయారుచేసే సమయంలో బాబాను తప్పకుండా స్మృతి చేయాలి, ఇది చాలా-చాలా అవసరము. కానీ పిల్లలు స్మృతి చేయరు. భండారాలో బాబాను స్మృతి చేస్తూ భోజనము తయారుచేయండి అని ఒకరికొకరు స్మృతిని ఇప్పించుకోవాలి. అలా చేస్తూ-చేస్తూ పక్కా అయిపోతారు. ఎవరికైతే అభ్యాసముండదో వారైతే ఎప్పుడూ స్మృతి చేయరు. బ్రహ్మా భోజనానికి చాలా మహిమ ఉంది, కావున తప్పకుండా ఏదో ఉంటుంది కదా. దేవతలు కూడా బ్రహ్మా భోజనము చేయాలన్న కోరిక పెట్టుకుంటారు. కావున స్మృతిలో ఉంటూ భోజనం తయారుచేయడం ద్వారా స్వకళ్యాణము జరుగుతుంది మరియు వచ్చేవారి కళ్యాణము కూడా జరుగుతుంది. స్మృతిలో ఉండడం ద్వారా మేము శివబాబా నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నాము అని బుద్ధిలోకి వచ్చేస్తుంది. కానీ పిల్లలు స్మృతి చేయరు. ఇది అపరిపక్వత. ముందు-ముందు ఎటువంటి పిల్లలు వెలువడుతారంటే వారు తండ్రి స్మృతిలో పూర్తిగా ఆనందంగా ఉంటారు. స్మృతిలోనే భోజనము మొదలైనవి తయారుచేస్తారు. ఏ విధంగా మద్యం యొక్క నషా ఎక్కిపోతుందో అలాగే పిల్లలైన మీకు ఈ ఆత్మిక తండ్రి స్మృతి అనే నషా ఉండాలి. దీని ద్వారా ఎంతో లాభముంది. ప్రియుడిని లేక తండ్రిని స్మృతి చేయాలి. వీరు అతి మధురమైన తండ్రి. వీరి వలె మధురంగా ఇంకెవరూ ఉండరు. బయటివారికైతే ఈ విషయాల గురించి తెలియనే తెలియదు. వీటిని

దేవీ-దేవతా ధర్మం వారే అర్థం చేసుకోగలుగుతారు. ''త్వమేవ మాతాశ్చ పితా త్వమేవ'' ఇది ఒక్క నిరాకారుడైన తండ్రి మహిమయే. తప్పకుండా తండ్రి ఇంతటి ఉన్నతమైన కర్తవ్యమును చేసారు కావుననే మళ్ళీ భక్తి మార్గంలో వారిని మనం ఇంతగా మహిమ చేస్తాము.

ఇప్పుడు తండ్రి అంటారు - మధురమైన పిల్లలూ, అన్ని వైపుల నుండి బుద్ధియోగాన్ని తొలగించండి, మొత్తం ప్రపంచం నుండి, మీ దేహం నుండి కూడా బుద్ధియోగాన్ని తొలగించి నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే మీ నావ తీరానికి చేరుకుంటుంది. ఇది చాలా చౌక బేరము కానీ తీసుకునేవారే నంబరువారుగా ఉన్నారు. ఇది కూడా డ్రామా తయారై ఉంది. బాబా ఎంత మంచి రీతిలో అర్థం చేయిస్తారు. పిల్లలు వింటారు కూడా, కొందరైతే మంచి రీతిలో ధారణ చేస్తారు, కొందరైతే ఒక చెవితో విని ఇంకొక చెవితో వదిలేస్తారు. ఇక్కడ సమ్ముఖంగా వినడం ద్వారా పిల్లలు రిఫ్రెష్ అవుతారు మళ్ళీ బయటకు వెళ్ళడంతో మరచిపోతారు, ఏమీ గుర్తుండదు. కొందరైతే మంచి రీతిలో రిపీట్ కూడా చేస్తారు. ఏదైతే బాబా అర్థం చేయించారో, దానిని ప్రాక్టికల్ గా చేస్తారు. ఉదయాన్నే లేచి మీరు బాబా స్మృతిలో భోజనం తయారుచేసినట్లయితే భోజనంలో శక్తి ఉంటుంది. మొత్తం మనుష్య కులం యొక్క ఉద్ధరణ చేయాలి అన్న ఇంతటి నషా పిల్లలైన మీలో ఉండాలి. ఇది మనుష్య కులం యొక్క విషయము. జంతువులు మొదలైనవాటిని ఉద్ధరించాలి అని కాదు. డ్రామాలో వాటి యొక్క పాత్రనే ఇలా ఉంది. మనుష్యులు ఎలా ఉంటారో ఫర్నీచర్ అలాగే ఉంటుంది. సత్యయుగంలో చెత్తాచెదారం ఉండదు. మీ కొరకు ఎన్ని వైభవాలు ఉన్నాయి. అక్కడ పశుపక్ష్యాదులు అన్నీ రాయల్ గా ఉంటాయి. మనుష్యులు ఎలా ఉంటారో వారి సామాగ్రి కూడా అలాగే ఉంటుంది. పేదవారి వద్ద ఏ సామాగ్రి ఉంటుంది? షావుకారుల వద్ద సామాగ్రి ఎంత రాయల్ గా ఉంటుంది. తండ్రి మన ద్వారా చాలా ఉన్నతమైన సంపాదనను చేయిస్తున్నారని పిల్లలైన మీకు తెలుసు. ఆ తర్వాత ఎవరు ఎంతగా చేస్తే అంత. చదువు ఒక్కటే కదా. పదవులను ప్రతి ఒక్కరూ నంబరువారుగా పొందుతారు. రాజు, రాణి, ప్రజలు, షావుకారుల నౌకరులు, పేదవారి నౌకరులు అందరూ ఉంటారు. మేము మా రాజధానిని యోగబలము ద్వారా స్థాపన చేస్తున్నామని బుద్ధిలో ఉంది. ఇక్కడ మారణాయుధాలు మొదలైనవాటి విషయమే లేదు, ఇది ఇప్పటి విషయమే. యోగబలము ద్వారా మీరు రాజ్యాన్ని పొందుతారు. ఈ సమయంలో మీరు బ్రాహ్మణీలు (శక్తులు). సత్యయుగంలో దేవతలకు మారణాయుధాలు మొదలైనవి ఉండజాలవు. జ్ఞాన ఖడ్గము మొదలైనవన్నీ ఈ సమయం యొక్క విషయాలే. మళ్ళీ వాటిని వారు స్థూల రూపంలో తీసుకువెళ్ళారు. ఇప్పుడు మీ ముఖము మరియు స్వభావము రెండూ మారతాయి. నల్లగా ఉన్నవారి నుండి తెల్లగా ఉన్నవారిగా అవుతారు. సర్వ గుణ సంపన్నులుగా మరియు 16 కళల సంపూర్ణులుగా అవుతారు. ఎవరు ఎంతగా పురుషార్థం చేస్తే అంతగా పొందుతారు. ఇందులో అసత్యం నడవజాలదు. లోపల ఏదైనా నల్లనిది నిండి ఉంటే బయటకు కూడా నల్లగానే కనిపిస్తుంది.

బాబా అంటారు - పిల్లలూ, మీరు ఎంత మధురంగా అవ్వాలంటే వీరిని ఇలా తయారుచేసేవారు ఎవరు అని అందరూ ఆలోచించాలి. మీ బుద్ధిలో మొత్తం సృష్టి ఆదిమధ్యాంతాల జ్ఞానం ఉంది. ఈ చక్రాన్ని తెలుసుకోవడం ద్వారానే మీరు చక్రవర్తి రాజుగా అవుతారు. తండ్రే రచయిత, వారే మొత్తం జ్ఞానాన్ని ఇస్తారు అన్న బోర్డును పెట్టండి. మీరు బ్రాహ్మణులు. మీ జాతియే అతీతమైనది. బ్రహ్మా ముఖవంశావళి బ్రాహ్మణులైన మీకే తండ్రి జ్ఞానాన్ని వినిపిస్తున్నారు. కావున మీకు శివబాబా పట్ల ఎంత ప్రేమ ఉండాలి. కానీ, మంచి-మంచి ఫస్ట్ క్లాస్ పిల్లలు యోగంలో ఫెయిల్ అవుతారు. జ్ఞానమైతే చాలా సహజమైనది. మురళిని కూడా మంచిగా నడిపిస్తారు, కానీ యోగములో శ్రమ ఉంది. స్మృతితో వికర్మలను వినాశనం చేసుకోవడము - ఇది శ్రమతో కూడుకున్నది. అంతే, ఇందులోనే చాలా మంది ఫెయిల్ అవుతారు. భగవానువాచ - మిమ్మల్ని మనుష్యుల నుండి దేవతలుగా, పతితుల నుండి పావనులుగా తయారుచేయడానికి వచ్చాను. జ్ఞానం ద్వారానే సద్గతి లభిస్తుంది కావున జ్ఞానసాగరుడు తప్పకుండా జ్ఞానాన్ని ఇవ్వవలసి ఉంటుంది. ఇకపోతే నీటి సాగరము లేదా నదులు పావనంగా ఏమైనా తయారుచేయగలవా. మేము మా కొరకు రాజధానిని స్థాపన చేస్తున్నాము అని ఇప్పుడు పిల్లలైన మీరు భావిస్తారు, ఆత్మాభిమానులుగా అవుతున్నారు. మనము బాబా నుండి జ్ఞానం యొక్క వారసత్వాన్ని తీసుకొని విశ్వానికి యజమానులుగా అవుతాము. వారి బుద్ధి ఎక్కడ, మీ బుద్ధి ఎక్కడ. వారందరూ వినాశనము కొరకు పనిచేస్తారు, మీరు స్థాపన కొరకు చేస్తారు, ఈ విషయాలను మర్చిపోకూడదు. కాని ఎవరి భాగ్యములోనైతే ఉండదో వారు ధారణ చేయనే చేయరు. ఉన్నత పదవిని పొందేందుకు పురుషార్థం చేయాలి. మేము పాస్ అయి ఉన్నతమైన నంబరును తీసుకోవాలి. కోరుకుంటున్నారు కానీ అంతగా శ్రమ చేయలేకపోతున్నారు. ఇది అనంతమైన చదువు. తండ్రి విశ్వ రాజ్యాధికారాన్ని ఇస్తారు, ఇది అద్భుతము కదా. చాలా ప్రేమతో అర్థం చేయిస్తారు. పిల్లలూ, నన్ను స్మృతి చేయండి, హృదయాంతరాల నుండి స్మృతి చేయాలి. తండ్రి మళ్ళీ

వచ్చి ఉన్నారు. మేము తప్పకుండా తండ్రి మతముపై నడుచుకొని పూర్తి వారసత్వాన్ని తీసుకుంటాము. బాబా, మేము మిమ్మల్ని తెలుసుకున్నాము. బాబాను చూడను కూడా చూడలేదు, ఇంట్లో కూర్చొని కూడా టచింగ్ వస్తుంది. కొందరికి కొద్దిగా విన్నా నషా ఎక్కిపోతుంది, భాగ్యము కూడా వారికి తోడవుతుంది. కొందరు మళ్ళీ సాంగత్య దోషములోకి వచ్చి చదువును వదిలేస్తారు. రావణ మతము వారు వేరు, ఈశ్వరీయ మతము వారు వేరు. యోగబలము ద్వారా ఏ విధంగా రాజ్యం స్థాపన అవుతుందో పిల్లలైన మీకు తెలుసు. బాహుబలము అనేక రకాలవి ఉంటాయి. యోగబలము ఒక రకమైనదే ఉంటుంది. అచ్ఛా!

మధురాతి మధురమైన ఆత్మిక పిల్లలకు మాత పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. అంతర్ముఖులుగా అయి ఒక్క తండ్రి నుండే వినాలి, ఒక్క తండ్రితోనే బుద్ధియోగాన్ని పెట్టుకుని గుణవంతులుగా అవ్వాలి. బాహ్యముఖతలోకి రాకూడదు.

2. ఆత్మిక తండ్రి యొక్క స్మృతి అన్న నషాలో ఉంటూ భోజనం తయారుచేయాలి మరియు తినాలి. పక్కా యోగీగా అవ్వాలి.

వరదానము:- స్వరాజ్యం యొక్క స్మృతి ద్వారా తుఫానులను తోఫా (కానుక) గా చేసుకునే అఖండ సుఖ-శాంతి సంపన్న భవ

అఖండ సుఖ-శాంతిమయ సంపన్న జీవితాన్ని అనుభవం చేయడానికి స్వరాజ్య అధికారులుగా అవ్వండి. స్వరాజ్య అధికారుల కోసం తుఫానులు, అనుభవజ్ఞులుగా తయారుచేసే ఎగిరే కళ యొక్క కానుకగా అవుతాయి. వారికి సాధనాలు, సౌకర్యాలు లేక ప్రశంస యొక్క ఆధారముపై సుఖము యొక్క అనుభూతి కలగదు, కానీ పరమాత్మ ప్రాప్తి యొక్క ఆధారముపై అఖండమైన సుఖ-శాంతులను అనుభవం చేస్తారు. అశాంతిగా చేసే ఎటువంటి పరిస్థితులైనా వారి అఖండ శాంతిని ఖండితం చేయలేవు.

స్లోగన్:- సదా నిండుతనాన్ని అనుభవం చేయాలంటే ఆశీర్వాదాలు ఇవ్వండి, ఆశీర్వాదాలు తీసుకోండి.